ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.15.02.2025 సమయం. 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. హైదరాబాద్ నగరాన్ని నెట్ జీరో నగరంగా అభివృద్ధి చేసేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి వుందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.
2. ప్రధానమంత్రి నరేంద్రమోదీ జన్మతహా వెనకబడిన వర్గాలకు చెందినవారు కాదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఖండించారు.
3. రాష్ట్రంలో ముస్లింలను బీసీల్లో చేర్చి వారి ఓ ట్లను ఆకర్షించే ప్రయత్నం కాంగ్రెస్ పార్టీ చేస్తోందని బిజెపి రాజ్యసభ సభ్యులు, ఓబీసి మోర్చా జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్ ఆరోపించారు.
4. బంజార ఆరాధ్య దైవం సంత్ సేవా లాల్ మహరాజ్ జయంతి ఉత్సవాలు ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరిగాయి.

**GREEN SUMMIT:**

హైదరాబాద్ నగరాన్ని నెట్ జీరో నగరంగా తీర్చి దిద్దేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి వుందని ఈ దిశగా అన్ని సహాయ సహకారాలు అందిస్తుందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఈరోజు భారతీయ పరిశ్రమల సమాఖ్య సిఐఐ నిర్వహించిన హరిత తెలంగాణ సదస్సు గ్రీన్ తెలంగాణ సదస్సును ఉద్దేశించి ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ... హైదరాబాద్ దేశంలోనే మొదటి కార్బన్ ఉద్గారాల రహిత నగరంగా చేసేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ దిశగా మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్ కీలక మైలురాయి అని పేర్కొన్నారు. 2035 నాటికి 40 వేల మెగా వాట్ల హరిత ఇంధనాన్ని ఉత్పత్తి చేయాలని, కొత్త హరిత ఇంధన విధానం కింద

విద్యుత్ వాహనాలను ప్రోత్సహించాలని భావిస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్ నగరాభివృద్ధికి మొదటిసారిగా ప్రభుత్వం 10 వేల కోట్ల రూపాయలు కేటాయించిందని, నగరంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తోందని భట్టి విక్రమార్క అన్నారు.

**సౌండ్ బైట్ ... భట్టి విక్రమార్క**

**MSL**

**KISHAN REDDY:**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ జన్మతహా వెనుకబడిన వర్గాలకు చెందినవారు కాదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను  కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఖండించారు. ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యమని కిషన్ రెడ్డి అన్నారు. నల్గొండ జిల్లాలో ఈరోజు విలేకరులతో మాట్లాడుతూ...  ప్రధానమంత్రి నరేంద్రమోదీ కులం ను 1994 లో గుజరాత్ లోని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వమే బీసీ లో చేర్చిందని, 1970లో రాష్ట్రంలోని గౌడ  కులంతో పాటు ఇతర కులాలను బీసీలుగా మార్చార ని, మరి వారిని కూడా బీసీలు కాదని అనగలరా అని  ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినీ ప్రశ్నించారు.  రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి బాధ్యతలో ఉన్నారని మరిచిపోయి, ప్రధానమంత్రి నరేంద్రమోదీపై అణుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని కిషన్ రెడ్డి విమర్శించారు. మోదీ బీసీ వర్గానికి చెందినవారో, కాదో అనే అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ చర్చకు రావాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు.

PTC, NLG

**రాజ్యసభ ఎంపీ లక్ష్మణ్**

కులాల మధ్య తగాదాలు పెట్టడానికి , కాంగ్రెస అగ్రనేత  రాహుల్ గాంధీ మెప్పు పొందడానికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కులం గురించి ప్రస్తావించారని రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె. లక్ష్మణ్ పేర్కొన్నారు. ఈరోజు సిద్దిపేట జిల్లా కేంద్రంలో రాజ్యసభ సభ్యులు, ఓబీసి జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్ మీడియా సమావేశం నిర్వహించారు. ముస్లింలను బీసీల్లో

చేర్చి వారి ఓట్లను ఆకర్షించే ప్రయత్నం రాష్ట్ర కాంగ్రెస్ పార్టడీ చేస్తోందని ఆయన ఆరోపించారు . త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలు తెలంగాణ భవిష్యత్తుతో ముడిపడి ఉన్నాయని అన్నారు. ప్రజలు బిజెపి డబుల్ ఇంజన్ సర్కార్ వైపు చూస్తున్నారని అన్నారు.

పిటిసి, సంగారెడ్డి

**నల్లగొండ**

అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లో మృతి చెందిన కోళ్లను వేసిన సంఘటనలో నీటి శాంపిల్లను భూపాల్ లోని లాబ్ కు పంపిస్తున్నామని , ఈ విషయాన్ని ప్రత్యేకంగా పర్యవేక్షించేందుకు జలమండలి తరఫున ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేస్తున్నామని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. అక్కంపల్లి బాలెన్సింగ్ రిజర్వాయ ర్ ను వెటర్నరీ అధికారులతో కలిసి కలెక్టర్ ఆ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ... చనిపోయిన కోళ్లను ఎకెబిఆర్ లింకు కెనాల్లో వేసిన పౌల్ట్రీ యజమానిపై కేసు నమోదుచేసి రిమాండ్ కు తరలించామని ఆమె తెలిపారు.

పిటిసి, నల్గొండ

**PM- SITARAMAN**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంటులో ఇటీవల చేసిన ప్రసంగంలో భారత ఆర్థిక వ్యవస్థ గురించి స్పష్టంగా తెలియజేశారని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. కేంద్ర బడ్జెట్ , ఆదాయపు పన్ను బిల్లుపై ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చేసిన ప్రసంగాన్ని ప్రధానమంత్రి సామాజిక మాధ్యమ పోస్ట్ లో షేర్ చేశారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక సంస్కరణ విధానాల గురించి సీతారామన్ స్పష్టంగా తెలియజేశారని మోదీ కొనియాడారు.

NSD

**RPF:**

దక్షిణ మధ్య రైల్వో జోన్ కు చెందిన రైల్వే పోలీస్ దళం RPF గత నెల జనవరిలో ఆపరేషన్ నన్హే ఫరిస్తా కింద తమ కుటుంబాల నుంచి తప్పిపోయిన 91 మంది చిన్నారులను రక్షించింది. వీరిలో 21 మంది బాలికలు ఉన్నారు. గత నెలలో ఈ మేరకు 30 కేసులు నమోదవగా, RPF 31 మంది నిందితులను కూడా అరెస్ట్ చేసింది. వారి నుంచి 71 లక్షల 20 వేల రూపాయల విలువైన వస్తువులను స్వాధీనం చేసుకుంది. అదే విధంగా ఆపరేషన్ అమానత్ కింద 261 మంది ప్రయాణీకులకు చెందిన 60 లక్షల 80 వేల రూపాయల విలువైన దొంగలించబడిన వస్తువులను స్వాధీనం చేసుకుని తిరిగి యజమానులకు అందజేసింది. రైల్వేల ద్వారా మాదక ద్రవ్యాల రవాణాను నిర్మూలించేందుకు ఆపరేషన్ నార్కోస్ కింద దాదాపు 21 లక్షల రూపాయల విలువైన గంజాయిని సీజ్ చేశారు. 12 మంది డ్రగ్స్ సరఫరాదారులను అరెస్ట్ చేశారు.

**PN**

**CELEBRATIONS:**

రాష్ట్ర వ్యాప్తంగా సంత్ సేవాలాల్ మహారాజ్ 286 జయంతి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బంజారా గిరిజనులు ఆరాధ్య దైవంగా భావించే సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం ఆధికారికంగా , హైదరాబాద్ లోని బంజారా భవన్ లో నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అనసూయ సీతక్క ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సేవలను సిద్ధాంతాలనూ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. గిరిజన మహిళలతో కలిసి సాంప్రదాయ నృత్యంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ... గిరిజనుల అభివృద్ధికి, సంత్ సేవా లాల్ వేడుకలకు నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. బంజార వర్గ ప్రజల శ్రేయస్సు

కోసం కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. అనేక మంది ప్రముఖ నాయకులు, ప్రభుత్వ ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొని సంత్ సేవా లాల్ మహరాజ్ కు నివాళులర్పించారు.

**MID-DAY**

**యాడ్ సంత్ సేవా లాల్**

బంజార గిరిజనుల ఆరాధ్య దైవమైన సంత్ సేవా లాల్ మహరాజ్ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయనకు నివాళులు అర్పించారు.

పిఎస్

**మేడారం జాతర**

సమ్మక్క సారలమ్మ మేడారం మిని జాతరకు గత మూడు రోజులుగా దాదాపు 5 లక్షల మంది భక్తులు హాజరయ్యారని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ తెలిపారు. జాతర చివరి రోజైన ఈరోజు లక్ష వరకు భక్తులు హాజరయ్యే అవకాశం ఉందని మా ఆకాశవాణి ప్రతినిధి ప్రతాప్ తెలిపారు. దీనిపై మరిన్ని వివరాలు....

**సౌండ్ బైట్**

పిటిసి, ములుగు

**INTER:**

ఇంటర్ విద్యార్థులు తమ పరీక్షా కేంద్రాలను సులభంగా చేరుకొనేలా తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు క్యూఆర్ కోడ్ విధానాన్ని తీసుకొచ్చింది. హాల్ టికెట్లపై పరీక్షా కేంద్రాల లొకేషన్‌కు సంబంధించిన క్యూఆర్ కోడ్‌ను ముద్రిస్తోంది. కాగా విద్యార్థులు తమ పరీక్షా కేంద్రాలను సులభంగా గుర్తించేందుకు లొకేటర్ అప్లికేషన్‌ను ప్రారంభించింది. అలాగే హాల్ టికెట్లపై పరీక్షా కేంద్రాల మొత్తం చిరునామాను ముద్రించాలని కూడా బోర్డు నిర్ణయించింది. మార్చి 5 నుంచి

25 వరకు నిర్వహించబోయే ఇంటర్మీడియట్ పరీక్షలకు మొత్తం 9,96,541 మంది విద్యార్థులు హాజరు కానున్నారు.

**PN**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:

ఉత్తరాఖండ్ లోని డెహ్రాడూన్ లో జరిగిన 38వ జాతీయ క్రీడా పోటీలలోరిలే అథ్లెటిక్ విభాగంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన మాలోతు సింధు కాంస్య పతకం సాధించా రు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాలోతు సింధును అభినందిస్తూ 25 వేల రూపాయల చెక్కును అందజేశారు.

PTC- B.KGM

**ZOO:**

పొరుగు రాష్ట్రాల్లో బర్డ్ ఫ్లూ వ్యాధి వ్యాపించి కోళ్లు చనిపోతున్న నేపథ్యంలో హైదరాబాద్ లో నెహ్రూ జూ లాజికల్ పార్క్ లో మాంసాహార జంతువులకు కోళ్లు, మాంసాహారం గుడ్ల సరఫరాను అధికారులు నిలిపివేశారు. కాగా, పులులు, సింహాలతో సహా ఇతర మాంసాహార జంతువులకు 35 కిలోల కోళ్ల మాంసాన్ని, 140 గుడ్లను దానాగా జూ అధికారులు అందించేవారని అధికార వర్గాలు తెలిపాయి.

**SDP**

**REGIONAL NEWS EVENING BULLETIN DATED 15th FEBRUARY 2025**
**ALL INDIA RADIO : HYDERABAD**

**SDP:BSR** **PAGE NO. 01.**

**<u>GREEN SUMMIT</u>**:

Deputy Chief Minister Mallu Bhatti Vikramarka today reiterated the government’s commitment for making Hyderabad city, a Net Zero city, and assured all cooperation to builders in this direction. Speaking at the first Green Telangana Summit organised by the Confederation of Indian Industry at the HICC in Hyderabad, Deputy Chief Minister assured all assistance and cooperation will be extended. Stating that the Musi Rejuvenation project is an important milestone in

this direction, the Deputy Chief Minister said the government is committed to take up the project by any cost. He also said the State is aspiring to generate 40 thousand MW green energy by 2035 and promoting electric vehicles under the new Green Energy Policy. He said for the first time, the government allocated 10 thousand crore rupees for the development of Hyderabad particularly to develop its infrastructure. (Soundbyte-DyCM) 11 MSL

**INTER** :

Telangana Board of Intermediate Education is integrating QR codes, which come embedded with location of the exam centres, to the hall tickets. Several corporate colleges these QR codes will come in handy for students to locate centres with ease. Earlier, the Board had launched an exam centre locator application to help students find their exam venues. The Board also decided to print the entire address of the centres on the hall tickets. A total of 9,96,541 students registered for the intermediate exams, which will be conducted from March 5 to 25. 07 PN

**CELEBRATIONS** :

The State Government officially organized the birth anniversary of the revered deity of Banjara tribes Sant Sevalal Maharaj Jayanti celebrations at Banjara Bhavan in Banjara Hills today. Panchayati Raj, Rural Development Minister Dr Danasari Anasuya Seethakka attended the The 286th Jayanti celebrations as the guest of honour, Deputy Chief Minister Batti Vikramarka also attended. Seethakka garlanded the statue of Sant Sevalal and paid her respects. She actively participated in a traditional dance with tribal women. In her speech, Seethakka expressed gratitude to Chief Minister Revanth Reddy for his support in tribal development and for sanctioning the funds to celebrate Sant Sevalal Jayanti with grandeur. She called upon Banjaras should strive for the harmony of the community. Several prominent leaders and government officials graced the occasion. 11 T&U:29 MID-DAY



**A I C C**:

Former MP and senior Congress leader Meenakshi Natarajan has been named new AICC in charge of Telangana with immediate effect. AICC general secretary K.C.Venugopal in the orders issued yesterday. Meenakshi Natarajan replaces Deepadas Munshi, who will now be in charge of Kerala. Deepadas Munshi had assumed the role of in charge of Telangana in December 2023 days after Congress party rode to power in State. A close confidante of Congress leader

Rahul Gandhi, Ms. Meenakshi Natarajan started her political career with NSUI. 07 PN

**<u>Z O O</u>:**

The officials in Nehru Zoological Park in Hyderabad has halted the supply of chicken and eggs to carnivores as a precautionary measure amid reports of chicken deaths in neighbouring States due to suspected Avian Influenza. The zoo authorities used to feed 35 kgs of chicken and about 140 eggs to carnivores, including tigers, lions, panther and jaguars, zoo sources said. The meat-eating animals are now fed with other meat in place of chicken and eggs. Following the rise in chicken deaths in neighbouring States due to suspected Avian Influenza, Telangana has intensified checking at inter-state border check posts to prevent transportation of sick birds into the State. 09 SPD

**<u>R P F :</u>**

In the month of January, the Railway Protection Force (RPF) of the South Central Railway zone, , under 'Operation Nanhe Fariste' rescued 91 children including 21 girls who were either missing or were separated from their families. The RPF also arrested 34 offenders and recovered stolen property worth 71.20 lakh rupees with registration of 30 cases against them during the month. Similarly, under 'Operation Amanat', the personnel helped in securing belongings of 261 passengers valued at 60.8 lakh rupees and handed them over to the rightful owners. Under 'Operation Narcos', to curb narcotic smuggling through railways, the RPF seized marijuana valued more than 21.1 lakh rupees and arrested 12 drug peddlers. Under 'Operation AAHT' it rescued 23 children including 7 girls from the clutches of 14 human trackers. Under 'Operation Rail Suraksha' during the month of January, 39 cases were booked in connection with railway stolen property and material worth 8.1 lakh rupees was recovered. 13 T & U:58 PN



**<u>ADD CELEBRATIONS</u>:**

Chief Ministers of Telangana and Andhra Pradesh also paid rich tributes to social reformer and spiritual leader of Banjara tribal community Sant Sevalal Maharaj on his birth anniversary. 02 PN

**PM – SITHARAMAN :**

Prime Minister Narendra Modi today said that Finance Minister Nirmala Sitharaman provided a clear picture of the Indian economy during her recent address in Parliament. In a social media post, the Prime Minister shared the

Finance Minister's speech in Parliament on the Union Budget and the introduction of the Income Tax Bill. Lauding her, Modi said she clearly represented the reform trajectory that the government is undertaking. 06 NSD

**C P I**:

CPI State Secretary and Kothagudem MLA Sambasiva Rao criticised the Congress government in the State for failing to fulfill its promises made to the people and demanded the government to release a white paper on the promises implementation. He said if the Congress government was not committed to fulfilling the promises, it would face challenges in the local bodies' elections. Sambasiva Rao said this at a press conference in Hyderabad today. He said many sections, including farmers and others, were facing a lot of hardships in the State besided Fee imbursement, hospital pending bills, contractors bills and wages of employees were to be paid. He wanted government to give assurance over clearing the pending arrears and bills. TGRTC employees and auto drivers were also struggling. On the caste census survey, the CPI MLA said an Act had to be made in the Parliament, if not the Supreme Court ruling would turn into a hurdle.

12 MID-DAY

**KISHAN REDDY**:

**Union Coal Minister G Kishan Reddy criticised Chief Minister Revanth Reddy over his remarks that Prime Minister Narendra Modi does not belong to the backward classes by birth. Union Minister called the comments as irresponsible. Speaking to reporters in Nalgonda today, Kishan Reddy said Modi's community was included in BC list when Congress was in power in Gujarat. He recalled that certain castes were recognised as backward classes after 1970 in undivided Andhra Pradesh. The minister wondered whether Revanth Reddy would also claim that "all those communities are not backward classes".** 08

PTC

T & U:86

**REGIONAL NEWS EVENING BULLETIN DATED 15th FEBRUARY 2025**

**ALL INDIA RADIO : HYDERABAD**

**SDP:BSR** **PAGE NO. 04.**

**ADD KISHAN REDDY**:

Kishan Reddy lamented that Revanth Reddy forgot his stature as a Chief Minister and made disparaging remarks on Modi. He dared the Chief Minister to come for a open debate on whether Modi was a BC or not. 03 PTC

**PRAYAGRAJ-ACCIDENT ( URDU ONLY)**

At least 10 people died and 19 were injured when an SUV carrying passengers collided head-on with a speeding bus near Meja Road crossing in Prayagraj district late last night. The Police Commissioner of Prayagraj, Tarun Gaba, informed that a group of people were traveling towards Prayagraj from Korba (Chhattisgarh) in the SUV, while the bus carrying passengers was on its way to Varanasi from Prayagraj. President Droupadi Murmu has expressed grief over the loss of lives in the accident. 06 U:95

NSD

**HEAD LINES**

01.Deputy Chief Minister Mallu Bhatti Vikramarka stress on government's commitment for making Hyderabad city, a Net Zero city.

02.Union Coal Minister G Kishan Reddy criticised Chief Minister Revanth Reddy over his remarks that Prime Minister Narendra Modi does not belong to backward classes by birth.

03.CPI State Secretary and MLA Sambasiva Rao demands the State government to release a white paper on implementation of its promises.

04.Revered deity of Banjara tribes Sant Sevalal Maharaj Jayanti is being celebrated across the State today.

-

**O R D E R**

GREEN SUMMIT -- KISHAN REDDY -- ADD KISHAN REDDY -- C P I -- PM-SITARAMAN -- INTER --

**//BREAK///** -- AICC -- R P F -- CELEBRATIONS -- ADD CELEBRATIONS -- Z O O --

PRAYAG RAJ ACCIDENT -- AND OTHER ITEMS ( IF ANY)---